పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగు లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నాయకులు

నెల్లికంటి పార్వతమ్మకు ప్రముఖుల నివాళి

మునుగోడు, జనవరి 24 : సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి పార్వతమ్మ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం మండలంలోని ఎలగలగూడెం గ్రామంలో నిర్వహించిన ఆమె దశదినకర్మ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. పార్వతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్జయని యాదగిరిరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కల్లుగీత సమాఖ్య మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనువాస్‌గౌడ్, రిటైర్డ్ ఇంజినీర్ల ఫోరం అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, సీపీఎం నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేత పెండెం ధనంజయ్య మాతృమూర్తి నాగమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

బీఆర్ఎస్ నాయకుడిపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శిస్తున్న చిరుమర్తి లింగయ్య

చిట్యాల/నార్కట్‌పల్లి, జనవరి 24 : చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మేడి ఉపేందర్‌పై గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారు. దాంతో ఆయన తీవ్రంగా గాయపడగా కుటుంబ సభ్యులు నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపేందర్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపేందర్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన ప్రదీప్‌ను అరెస్టు చేయడంలో పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, దానిపై ప్రశ్నించిన వారిపై కాంగ్రెస్ వాళ్లు గూండాల్లా ప్రవర్తిస్తూ దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నకిరేకల్ నియోజకవర్గంలో రౌడీలు రాజ్యమేలుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యేనే వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదేండ్ల పాటు నియోజక వర్గం ప్రశాంతంగా ఉందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రావణ కాష్ఠంలా మారిందన్నారు. దాడి జరిగి 18 గంటలు కావస్తున్నా ఎరినీ అరెస్టు చేయకపోవడం, ఉపేందర్‌పై దాడి జరిగితే ఇరువర్గాలపై కేసులు పెడుతున్నట్లు పోలీసులు చెప్పడం సరికాదన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జనవరి 24 : ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గతంలో రాజ్యసభ సభ్యుడు బడుగులింగయ్యయాదవ్ అందించిన నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులు, వెదిరే ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కళావేదికను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం రిటైర్డ్ ఇంజినీర్ల ఫోరం అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌రెడ్డితో కలిసి మునుగోడు నియోజకవర్గంలోని నీటి వనరులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో సమీక్ష చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ నాగేశ్వర్‌రావు, ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్‌రెడ్డి, నల్లగొండ డీఎం శ్రీనాథ్, అంజయ్య, వెదిరె ఫౌండేషన్ చైర్మన్ మేఘారెడ్డి, వెదిరే విజయేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో పడుకున్న అదనపు కలెక్టర్

పెద్దవూర, జనవరి 24: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాసులు సిబ్బందిని ఆదేశించారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఆయన రాత్రి బస చేశారు. శుక్రవారం ఉదయం విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదువాలని సూచించారు. ఆయన వెంట డీటీడబ్ల్యూఓ రాజ్‌కుమార్, గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ ఇస్లావత్ బలరాంనాయక్, తాసీల్దార్ పావనీసరోజ, ఎంపీడీఓ ఉమాదేవి, ప్రిన్సిపాల్ మంగ్తా భూక్యా, ఉపాధ్యాయులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

చివరి రోజూ నిరసనల హోరు

- ముగిసిన ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు
- అర్హుల జాబితాలో అనర్హులే ఉన్నారని ప్రజల నిరసన
- క్షేత్రస్థాయిలో సర్వే చేసినా పేదలను విస్మరించారని నిలదీత

నల్లగొండ సిటీ, జనవరి 24 : ప్రభుత్వ పథకాలకు అర్హుల జాబితాపై గ్రామ సభల్లో ప్రజల నుంచి తీవ్ర నిరసన ఎదురు కావడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. శుక్రవారం చివరి రోజు కూడా జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో అధికారులను ప్రజలు నిలదీశారు. కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పథకాల అర్హుల జాబితాలో పేదలకు చోటు కల్పించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితాలో సగానికంటే పైగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉన్నారని గ్రామస్తులు తాసీల్దార్ పద్మను నిలదీశారు.

మాజీ సర్పంచ్ నిరసన

తాను గ్రామంలో చేసిన సీసీరోడ్డు పనులకు బిల్లులు మంజూరైనప్పటికీ తాను బీఆర్ఎస్ నాయకుడనే కారణంతో మంత్రి పీఏ ఆదేశాల మేరకు అధికారులు బిల్లులు చేయకుండా ఆపేశారని బుడమర్లపల్లి మాజీ సర్పంచ్ కారింగు జానయ్య గ్రామ సభలో నిరసన వ్యక్తం చేశారు. తాను రూ.20 లక్షలు అప్పులు తెచ్చానని, వాటికి వడ్డీలు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించక పోతే ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల, నెమ్మాని, నక్కలపల్లి, జువ్విగూడెం, గోపలాయపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలకు అధికారులు ఆలస్యంగా హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి పేర్లను చదివి వినిపించారు. దీనిపై ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల్లో భూముస్వాముల పేర్లు ఉన్నాయని, వాటిని తొలగించి అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఐదు గుంటల భూమి ఉన్న రైతులకు ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేసేలా చూడాలని రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ యానాల అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్ పాల్గొన్నారు.

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వ పథకాలను అధికారులు తమ ఇష్టం వచ్చిన వారికే కేటాయిస్తున్నారని పలువురు వార్డు వాసులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. మున్సిపల్ కమిషనర్ మునవ్వర్ అలీ వారిని వారించినా వినక పోవడంతో పోలీసులు జోక్యం చేసుకొని శాంతింపజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళా వెంకన్న, వార్డు కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో అధికారులు ప్రకటించిన అర్హుల జాబితాలో తమ పేర్లు లేవంటూ పలువురు అధికారులను నిలదీశారు. పేదలను విస్మరించి ఇండ్లు, పొలాలు ఉన్న వారికే పథకాలు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకే పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

ఊరూరా నిలదీత

నిడమనూరు : మండలంలోని రేగులగడ్డ, గుంటుకగూడెం, గుంటిపల్లి, నందికొండ వారి గూడెం, ఊట్కూరు గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితాను అధికారులు సభ ముందు ఉంచగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని, క్షేత్రస్థాయి సర్వే చేసినప్పటికీ తమ పేర్లు రాకపోవడమేంటని ప్రశ్నించారు. రుణమాఫీ తమకు వర్తించలేదంటూ రైతులు కొందరు అధికారులపై మండిపడ్డారు. పోలీసుల జోక్యంతో గందరగోళం సద్దుమణిగింది. కార్యక్రమంలో ఏఓ మునికృష్ణయ్య, ఎంఈఓ లావూరి వెంకన్న, పీఆర్ ఏఈ సాయిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

అధికారుల నిలదీత

మర్రిగూడ : రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇప్పటికే రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నాం.. అయినా అర్హుల జాబితాలో పేరు రాలేదు.. ఇంకా ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలని అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని తిరుగండ్లపల్లి, రాజపేటతండా, కమ్మగూడెం, వెంకెపల్లి, సరంపేట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో 90 శాతం మంది అనర్హులే ఉన్నారని, తమ ఇష్టమొచ్చిన వారిని ఎంపిక చేసినప్పుడు గ్రామ సభలు ఎందుకని అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీసీ.మునయ్య, ఏఓ హేమలత, డీటీ తారకరామన్, ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీఓ రవికుమార్ పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : మండలంలోని ఇందుగుల, గుర్రప్పగూడెం, చిరుమర్తి, పాములపాడు, భీమనపల్లి, తోపుచర్ల గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. అయితే పథకాల అర్హుల జాబితాలో తమ పేర్లు లేవంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబితాలో ఎక్కువగా అనర్హుల పేర్లే ఉన్నాయని, నిజమైన పేదల పేర్లు లేవని అధికారులను నిలదీశారు. అధికారులు సక్రమంగా సర్వే చేయలేదని, ప్రస్తుత జాబితాను రద్దు చేసి తిరిగి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమల స్వామి, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మర్రిగూడ : పథకాల అర్హుల జాబితాపై రాజపేటతండాలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తుడు

మునుగోడు : కొంపెల్లి గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

జాతీయస్థాయి క్యారమ్ పోటీలకు గొట్టిముక్కల హెచ్ఎం

కోట సరిత

దేవరకొండరూరల్, జనవరి 24 : ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో గొట్టిముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోట సరిత ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఫిబ్రవరి 17న మహారాష్ట్రలోని పూనెలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆమె తెలంగాణ రాష్ట్రం తరపున ఆడనున్నారు. సరితను తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

పాట్టిచెలిమ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పెద్దవూర, జనవరి 24: మండలంలోని పొట్టిచెలిమ వద్ద శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మతిస్థిమితం లేని వ్యక్తి ప్రతి రోజు మండలంలోని సమ్మక్క సారక్క ప్రాంతం నుంచి బెట్టె తండా వరకు తిరుగుతుంటాడని స్థానికులు తెలిపారు. పొట్టిచెలిమ వద్ద గల అటవీ రోడ్డు పక్కన మృతి చెంది కనిపించాడు. అయితే ఆహారం లేక చలి తీవ్రత తట్టుకోలేక చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అతడి మృత దేహాన్ని నాగార్జునసాగర్ కమలానెహ్రూ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురికి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు 8712670198 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ వీరబాబు సూచించారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా సైన్స్ అధికారి లక్ష్మీపతి

రామగిరి, జనవరి 24 : మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి అన్నారు. నల్లగొండ డైట్ కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులను చైతన్యం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 26న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేత

మిర్యాలగూడ, జనవరి 24: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి మంగతాయారు పట్టణంలోని నందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, స్టేషనరీని అందించారు. వాటిని శుక్రవారం జడ్పీ సీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దోసపాటి గణేశ్, లయన్స్ క్లబ్ సభ్యుడు మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి పక్కన ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి/పెద్దఅడిశర్లపల్లి, జనవరి 24 : సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ అందుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా సాగుతుందన్నారు. దేవరకొండ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు అర్హత కలిగి ఉన్నా జాబితాలో పేరు లేనివారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం పీఏపల్లి ఆదర్శపాఠశాలలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కలెక్టర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి విజయేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదీపాల వేణూధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ బాలరాజరెడ్డి, పీఏపల్లిలో ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంఈఓ వెంకటయ్య, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండలో జర్నలిస్టుల క్రీడాపోటీలు ప్రారంభం

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 24 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు క్రీడాపోటీలు మానసిక ప్రశాంతతను ఇస్తాయన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు మంత్రి కోమటిరెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, డీఎస్‌డీఓ కుంభం నర్సిరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, రమేశ్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వెట్టి నుంచి వలస కార్మికులకు విముక్తి

వలస కార్మికులతో అధికారులు

మిర్యాలగూడ, జనవరి 24: ఇటుకబట్టీలో పనిచేస్తున్న కార్మికులతో పాటు నలుగురు బాల కార్మికులకు సైతం అధికారులు వెట్టి నుంచి విముక్తి కలిగించి వారి సొంత ప్రాంతాలకు పంపించారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ఇటుకబట్టీలో పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన కార్మికులకు చెందిన నలుగురు పిల్లలు కూడా ఇటుక బట్టీల్లో పని చేస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు శుక్రవారం బట్టీలో తనిఖీలు చేపట్టారు. ఇటుక బట్టీలకు నాలా, ఎన్ఓసీ వంటి అనుమతులు లేకపోవడంతోపాటు కార్మికులకు కనీస సౌకర్యాలు లేవని, వారి పిల్లలు చదుకునేందుకు కూడా అవకాశం లేకుండా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కార్మిక శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఇటుకబట్టీల నిర్వాహకుడు రమణపై కేసు నమోదు చేయనున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. కార్మికులతో అధిక పని చేయించుకుంటూ తక్కువ వేతనం చెల్లిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. 16 మంది కార్మికులు, పిల్లలను నల్లగొండలోని శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లి అక్కడి నుంచి వారి సొంత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. తనిఖీల్లో తాసీల్దార్ హరిబాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, రూరల్ ఎస్ఐ లోకేశ్, లేబర్ ఆఫీసర్ శేషారత్నం, ఆపరేషన్ స్మైల్ ఎస్ఐ శ్రీనివాస్ నాయక్ ఉన్నారు.

బీఆర్ఎస్‌వీ నేతకు మాజీ ఎమ్మెల్సీ కర్నె పరామర్శ



సహదేవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె

సంస్థాన్ నారాయణపురం, జనవరి 24 : బీఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేశ్ తండ్రి సహదేవ్ ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ శుక్రవారం సహదేవ్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, నాయకులు దోనూరి జైపాల్‌రెడ్డి, కొండ గిరి, రాజు, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కిరణ్‌రెడ్డి

వలిగొండ, జనవరి 24 : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన చలిచీమల కృష్ణ 2 నెలల కుమార్తె అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినది. చిన్నారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ బీమనబోయిన భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ జడిగ భిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేశ్, విష్ణుచారి, సత్యరాములు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సభను జయప్రదం చేయాలి : చంద్రస్వామి మాదిగ

ముత్తిరెడిగూడెంలో డప్పు ప్రదర్శన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మోటకొండూర్, జనవరి 24 : ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సభను జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో శుక్రవారం డప్పు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో నాయకులు మీసాల గణేశ్ మాదిగ, ఆడెపు శ్రీనివాస్, చిట్టిగల ఉప్పలయ్య, భిక్షపతి, ఆడెపు నరేశ్ ఉన్నారు.

సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలి : నరసింహ

మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరికలెక్టరేట్, జనవరి 24 : ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని హనుమాపురంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు హామీని నెరవేర్చలేకపోయిందని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ